IndiaFirst
LIFE INSURANCE

**Publication: Varthamandali** **Date: Friday, 23rd January, 2015**

**Edition: Vijayawada**

# దేశాభివృద్ధి పథంలో 'ఇండియా ఫస్ట్"

## దేశవ్యాప్తంగా 25 విద్యార్థి బృందాల ఎంపిక

## విజయవాడ నగరం నుంచి 7 టీములకు అవకాశం

**(వార్తామండలి విలేఖరి)**

**విజయవాడ:** దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించే కార్యక్రమంలో భాగం తాము 'హ్యాపీ ఇండియా' ప్రాజెక్టును చేపట్టామని, ఇందులో దేశంలో వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థుల వినూత్న ఆలోచనలు, అభిప్రాయాలను తెలుసుకోవడానికి వివిధ విద్యాసంస్థల నుంచి 25 టీములను ఎంపిక చేసామని ఇండియా ఫస్ట్ లైఫ్ ఇన్స్యూరెన్స్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ మోహిత్ రోచియాని తెలిపారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విద్యార్థుల ముఖాముఖి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎంపిక చేసిన 25 టీములలో విజయవాడ నగరానికి చెందిన 7 టీములు ఉన్నాయని ఆయన తెలియజేశారు. నగరంలోని నలంద విద్యానికేతన్, అట్కిన్‌సన్, సీనియర్ సెకండరీ స్కూల్, హెచ్.ఎమ్.కె. హైస్కూల్, కె.సి.పి. సిద్ధార్థ, ఫ్లోరా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌ల నుండి ఆ టీములను ఎంపిక చేసామన్నారు. ఈ విద్యార్థి బృందాలు ఆరోగ్య పర్యావరణం విద్యా, శిశుసంక్షేమం, అభివృద్ధి అంశాలపై తమ భావాలను, ఆలోచనులను తమ ఉంచారని తెలిపారు.

ఇంధనపొదుపు, ద్రత పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక వ్యవహారాలు తదితర అనేక అంశాలపై 11 నుండి 16 సంవత్సరాల వయస్సు ఉన్న విద్యార్థుల నుంచి అభిప్రాయ పత్రాలు అందాయని, అందులో విభిన్న అంశాలపై తమ అభిప్రాయాలను స్పష్టం చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి బ్యాంక్ ఆఫ్ బరోడ, ఆంధ్రాబ్యాంక్, తమ వంతు సహకారాన్ని అందజేస్తున్నాయన్నారు. దేశమంతటా ఈ కార్యక్రమానికి విద్యార్థుల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. ఎంపికైన ప్రతి విద్యార్థి బృందానికి 50వేల గ్రాంటును అందజేయటం జరుగుతుందన్నారు. విద్యార్థులు తాము కలలుగన్న మార్పులను దేశంలో తీసుకురావటాంకి ఇది వీలుకల్పిస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి బృందాలు అనేక మంది ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, సామాజిక శాస్త్రవేత్తలు, రచయితలను కలుసుకొని వారి అభిప్రాయాలను సేకరిస్తాయ్యారు. జాతి నిర్మాణ కార్యక్రమంలో విద్యార్థులను కూడా భాగస్వామ్యం చేయాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రాజెక్టును చేపట్టిట్లు ఆయన వెల్లడించారు. ఫిబ్రవరిలో హ్యాపీ, ఇండియా జాతీయ సదస్సును నిర్వహిస్తున్నామని ఇందులో ఎంపికైన 25 బృందాలు తమ నివేదికలను సమర్పిస్తాయని ఆయన తెలిపారు.